Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

THE ANDHRA PRADESH GAZETTE

PART IV-A EXTRAORDINARY

PUBLISHED BY AUTHORITY

No.6] AMARAVATI, THURSDAY, 8th FEBRUARY, 2024.

## ANDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 7th February, 2024.

### L. A. Bill No. 6 of 2024

### A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH ELECTRICITY DUTY (AMENDMENT) ACT, 2020 (ACT NO.1O OF 2021) RELEVANT TO THE ANDHRA PRADESH ELECTRICITY DUTY ACT, 1939

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy fifth Year of the Republic of India as follows:-

1. (1) This Act may be called the Andhra Pradesh Electricity Duty (Amendment) Act, 2024. Short title and commencement.

(2) It shall be deemed to have come into force with effect on and from the 30th January,2024.

2. In the Andhra Pradesh Electricity Duty (Amendment) Act, 2020 (Act No. 10 of 2021), in section 1, for sub-section (2), the following shall be substituted, namely, - Amendment of section 1.

Act No.5 of 1939.

(2) It shall be deemed to have come into force on the date of publication of the Act in the AP. Gazette, dated 26th August 2021." Central Act No.36 of 2003.

Repeal and savings.

Ordinance No.2 of 2024.

**3.** (1) The Andhra Pradesh Electricity Duty (Amendment) Ordinance, 2024, is hereby repealed.

(2) Notwithstanding such repeal, anything done or any action taken under the said Ordinance shall be deemed to have been done or taken under this Act.

## STATEMENT OF OBJECTS AND REASONS

Sub-section (1) of section 3 of the Andhra Pradesh Electricity Duty Act, 1939 provided for levy of electricity duty at the rate of six paise per 'unit on all the sales of electrical energy by the licensee to the consumers other than Railways and Central Government. The duty at the rate of 6 paise per unit sale had been levied with effect from 01-12-1993 by way of the Andhra Pradesh Electricity Duty (Amendment) Act, 1994 (Act No. 1 of 1994). Since then, the same rate of duty had been continued for nearly 28 years. Further, the term "Licensee" under Sub-Section (b) of section 2 of the Andhra Pradesh Electricity Duty Act, 1939 was defined in term of the licensee referable to the Indian Electricity Act, 1910. However, as the said Indian Electricity Act, 1910 stands repealed and replaced by the Electricity Act, 2003, the term "Licensee" required to be re-defined in terms of section 2(39) of the Electricity Act. 2003 (Act No. 36 of 2003) dated 26th May, 2003 which was in force since 2003.

To achieve the above objectives, the State Legislature has passed the Andhra Pradesh Electricity Duty (Amendment) Act, 2020 (A.P.E.D. Amendment Act 2020). The A.P.E.D. Amendment Act, 2020 has been first published on 26th August, 2021 vide Act No, 10 of 2021 after the Bill was reserved by the Governor of Andhra Pradesh on the 24th December, 2020 and upon securing the assent of the President of India on the 7th August, 2021.

In the said A.P.E.D. Amendment Act 2020, section 1 (2) provides that "It shall come into force on such date as the State Government may, by notification, appoint". However, the terms "appoint" / "appointed date" could not be defined under the said Amendment Act, and a separate "notification" could not be issued due to an inadvertent omission. As the A.P.E.D. Amendment Act, 2020 was published, pursuant to securing all the mandatory assents, by way of Gazette Notification on 26th August 2021, the same date was intended for the purposes of bringing the A.P.E.D. Amendment Act, 2020 into force.

To avoid legal complications, it has been felt necessary to propose the amendment to section 1(2) of the Andhra Pradesh Electricity Duty (Amendment) Act, 2020. As the Legislature of the State is not now in

session, and given the urgency of protecting monies collected towards electricity duty under the Amendment Act read with G.O. Ms. No. 7, dated 08.04.2022, it is proposed that Ordinance be promulgated to amend section 1(2) of the Andhra Pradesh Electricity Duty (Amendment) Act, 2020 since the purpose to levy duty on sale of electricity is to augment revenue to the State exchequers.

Accordingly, it has been decided to amend the Andhra Pradesh Electricity Duty (Amendment) Act, 2020.

As the Legislature of the State of Andhra Pradesh is not then in session, having been prorogued, and it has been decided to give effect to the above decision immediately, the Andhra Pradesh Electricity Duty (Amendment) Ordinance, 2024 (A.P. Ordinance No. 2 of 2024) was promulgated by the Governor on 30th January, 2024, which was published in Andhra Pradesh Gazette dated 30th January, 2024.

The bill seeks to replace the said ordinance and to give effect to the above decision.

**Dr. PEDDIREDDI RAMACHANDRA REDDY**
Hon'ble Minister for Energy, EFS&T
Mines and Geology

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Electricity Duty (Amendment) Bill, 2024, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under Article 200 of the Constitution of India.

**Dr. PEDDIREDDI RAMACHANDRA REDDY**
Hon'ble Minister for Energy, EFS&T
Mines and Geology

**Dr. P.P.K. RAMACHARYULU,**
Secretary General to State Legislature.

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో
2024, ఫిబ్రవరి నెల, 8వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2024లోని 6 వ శాసనసభ బిల్లు

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సుంకం చట్టము, 1939కు సంబంధించిన ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సుంకం (సవరణ) చట్టము, 2020 (2021లోని 10వ చట్టము)ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.

భారత ప్రజారాజ్యపు డెబ్బై ఐదవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సుంకం (సవరణ) చట్టము, 2024 అని పేర్కొనవచ్చును. — సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది, 30, జనవరి 2024వ తేదీ మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లుగా భావించబడవలెను.

2. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సుంకం (సవరణ) చట్టము, 2020 (2021లోని 10వ చట్టము)లోని 1వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2)కు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,- — 1వ పరిచ్ఛేదమునకు సవరణ. 1939లోని 5వ చట్టము; 2003లోని 36వ కేంద్ర చట్టము.

"(2) 2021, ఆగష్టు 26వ తేదీగల ఆంధ్రప్రదేశ్ గెజెట్‌లో ఈ చట్టము ప్రచురించబడిన తేదీన ఇది అమలులోనికి వచ్చినట్లుగా భావించవలెను.".

3. (1) ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సుంకం (సవరణ) అధ్యాదేశము, 2024 ఇందుమూలముగా రద్దు చేయబడినది. — రద్దు మరియు మినహాయింపులు. 2024లోని 2వ అధ్యాదేశము.

(2) అట్టి రద్దుతో సంబంధం లేకుండా, సదరు అధ్యాదేశము క్రింద చేసిన ఏదేని లేదా తీసుకున్న ఏదేని చర్య ఈ చట్టం క్రింద చేసిన లేదా తీసుకున్నదిగా భావించబడవలెను.

## ఉద్దేశాలు – కారణాలు

రైల్వేలు మరియు కేంద్ర ప్రభుత్వము మినహా ఇతర వినియోగదారులకు లైసెన్సుదారు చేయు అన్ని విద్యుచ్ఛక్తి అమ్మకాలపై యూనిట్‌కు ఆరుపైసల చొప్పున విద్యుత్ సుంకంను విధించుటకు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సుంకం చట్టము, 1939లోని 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) వీలు కల్పించింది. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సుంకం (సవరణ) చట్టము, 1994 (1994లోని 1వ చట్టము) ద్వారా 01-12-1993 నుండి యూనిటు అమ్మకమునకు 6 పైసల చొప్పున సుంకంను విధించుట జరిగినది. అప్పటి నుండి దాదాపు 28 సంవత్సరముల పాటు అదే రేటు సుంకాన్ని కొనసాగించడమైనది. తదుపరి, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సుంకం చట్టము, 1939లోని 2వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (బి) క్రింద "లైసెన్సుదారు" అను పదము, భారత విద్యుత్ చట్టము, 1910నకు నిర్దేశించదగు లైసెన్సుదారు ననుసరించి నిర్వచించబడినది. అయితే, సదరు భారత విద్యుత్ చట్టము, 1910 రద్దు చేయబడి మరియు దాని స్థానములో విద్యుత్ చట్టము, 2003 ప్రవేశపెట్టబడినందున, "లైసెన్సుదారు" పదము, 2003 నుండి అమలులో ఉన్నట్టి 2003, మే 26వ తేదీగల విద్యుత్ చట్టము, 2003 (2003లోని 36వ చట్టము)లోని 2(39)వ పరిచ్ఛేదము ననుసరించి తిరిగి నిర్వచించబడవలసిన అవసరము ఏర్పడినది.

పై ఉద్దేశములను సాధించుటకై రాష్ట్ర శాసనమండలి, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సుంకం (సవరణ) చట్టము, 2020 (ఏ.పి.ఇ.డి. సవరణ చట్టము, 2020)ను జారీచేసినది. 2020, డిసెంబరు 24న ఆంధ్రప్రదేశ్ గవర్నరు బిల్లును రిజర్వుచేసిన తరువాత మరియు 2021, ఆగష్టు 7న భారత రాష్ట్రపతి ఆమోదము పొందిన మీదట 2021లోని 10వ చట్టము ద్వారా 2021 ఆగష్టు 26న మొదటిసారిగా ఏ.పి.ఇ.డి. సవరణ చట్టము, 2020ను ప్రచురించుట జరిగినది.

"అది రాష్ట్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి రావలెను" అని సదరు ఏ.పి.ఇ.డి. సవరణ చట్టము, 2020లోని 1(2)వ పరిచ్ఛేదము నిబంధిస్తుంది. అయితే, "నియతము"/"నియతము చేసిన తేదీ" అను పదములు సదరు సవరణ చట్టము క్రింద నిర్వచించబడలేక పోయినవి మరియు ఒక ఏమరుపాటు నిర్లక్ష్యము కారణముగా ఒక ప్రత్యేక "అధిసూచన" జారీ చేయబడలేకపోయినది. 2021, ఆగష్టు 26న గెజెట్ అధిసూచన ద్వారా అన్ని ఆదేశిక ఆమోదములను పొందుటకు అనుగుణముగా ఏ.పి.ఇ.డి. సవరణ చట్టము, 2020 ప్రచురించబడినందున, ఏ.పి.ఇ.డి. సవరణ చట్టము, 2020ను అమలులోనికి తీసుకువచ్చు నిమిత్తము అదే తేదీని ఉద్దేశించడం జరిగినది.

న్యాయపరమైన చిక్కులను నివారించుటకై ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సుంకం (సవరణ) చట్టము, 2020లోని 1(2) పరిచ్ఛేదమునకు సవరణను ప్రతిపాదించుట అవసరమని భావించడమైనది. రాష్ట్ర శాసనమండలి ప్రస్తుతము సమావేశములో లేనందున, మరియు 08-04-2022వ తేదీగల జి.ఓ.ఎంఎస్.నెం.7తో కలిపి సవరణ చట్టము క్రింద విద్యుత్ సుంకం నిమిత్తము వసూలు చేసిన పైకములను పరిరక్షించుట అత్యవసరమైనందున, రాష్ట్ర ఖజానాకు ఆదాయమును పెంచుటకు గాను విద్యుత్ అమ్మకముపై సుంకమును విధించుటకు ఉద్దేశించిన కారణముగా, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సుంకం (సవరణ) చట్టము, 2020లోని 1(2) పరిచ్ఛేదమును సవరించుటకు అధ్యాదేశమును జారీచేయవలెనని ప్రతిపాదించడమైనది.

తదనుసారంగా, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సుంకం (సవరణ) చట్టము, 2020ను సవరించవలెనని నిర్ణయించడమైనది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ప్రోరోగ్ చేయబడి సమావేశములో లేనందున మరియు పై నిర్ణయాన్ని వెంటనే అమలు చేయవలెనని నిర్ణయించినందున 30, జనవరి 2024వ తేదీన గవర్నరుచే జారీ చేయబడిన ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సుంకం (సవరణ) అధ్యాదేశము, 2024 (2024లోని 2వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము) 30 జనవరి, 2024వ తేదీన ఆంధ్రప్రదేశ్ గెజెటులో ప్రచురించబడినది.

ఈ బిల్లు పై నిర్ణయమును అమలుపరచుటకు సదరు అధ్యాదేశము స్థానే ప్రవేశపెట్టుటకు ఉద్దేశించినది.

పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి
విద్యుత్, అటవీ, పర్యావరణ, సైన్స్ అండ్
టెక్నాలజీ మరియు భూగర్భ గనుల శాఖ మంత్రి.

<u>ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.</u>

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సుంకం (సవరణ) బిల్లు, 2024ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి
విద్యుత్, అటవీ, పర్యావరణ, సైన్స్ అండ్
టెక్నాలజీ మరియు భూగర్భ గనుల శాఖ మంత్రి.

డా. పి.పి.కె. రామాచార్యులు,
ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర శాసన మండలి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.